క్లుప్తంగా

చందనాలంకారంలో ఆంజనేయుడు



ముత్తుకూరు : ముత్తుకూరు మండల కేంద్రంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వాయు పుత్రుడు చందన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చాడు. విద్యుద్దీపాల తోరణాలతో దేదీప్యమానంగా అలంకరించిన ఆలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పరాంకుశం శ్రీనివాసాచార్యులు–కృష్ణవేణి దంపతులు ఉభయకర్తగా వ్యవహరించారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు



పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ గావించారు.

భక్తిశ్రద్ధలతో వసంతోత్సవాలు



విశేష పుష్పాలంకారం



తిరుమంజనం

నెల్లూరు(బృందావనం): నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో వసంతోత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఉభయదేవేరులతో కొలువైన స్వామివారికి విశేష పూజలను అర్చకులు, వేదపండితులు జరిపారు. స్వామివారికి ప్రాకారోత్సవాన్ని రాత్రి నిర్వహించారు. ఉభయకర్తలుగా దివి సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.



హంసవాహనంపై ఆంజనేయుడు

నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హంసవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. విశేష పుష్పాలంకారంలో కొలువైన ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా విరుపావఝుల గిరికృష్ణ, సంయుక్త దంపతులు వ్యవహరించారు. ఈఓ దర్గయ్య, మహేష్ పర్యవేక్షించారు.

క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడారు. డాక్టర్ అంకిరెడ్డి సౌజన్యంతో వీటిని అందజేశామని తెలిపారు. అసోసియేషన్ నిర్వాహకులు నరేంద్రరెడ్డి, జయదేవ్, రాఘవేంద్రశెట్టి, రవిచంద్ర, గోపీనాథ్, గఫార్, సుబ్బరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, బలరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలసుబ్రహ్మణ్యం జయంతి



బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి నివాళులు

నెల్లూరు(బృందావనం): సినీ నేపథ్య గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని చేతన సంగీత, సాహిత్య, సాంస్కృతిక వేదిక కార్యదర్శి యజ్ఞావఝుల శేషగిరీశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆదిత్యనగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరీశం మాట్లాడారు. బాలసుబ్రహ్మణ్యం తన మధురగానంతో సంగీత, సాహిత్యాభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, గట్టుపల్లి ఆదిశేషు, సుబ్బరాయుడు, దివ్యపావని, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై కోదండరాముడు

సంగం: హనుమాన్ జన్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సంగం మండలంలోని శ్రీరామచంద్రాపురంలో సీతా సమేత కోదండరామస్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు.

శంకరమఠంలో రుద్ర హోమం రేపు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని శంకరమఠంలో మహామృత్యుంజయ అమృత పాశుపత రుద్రహోమాన్ని గురువారం నిర్వహించనున్నామని మఠం నిర్వాహకులు కొత్రపాటి నందకిషోర్, ఉషాకుమారి దంపతులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు విశేషంగా తరలిరావాలని కోరారు.

నారాయణ విజయం

నెల్లూరు(పొగతోట): నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణ 72,489 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌కు 48,062 ఓట్లు.. నారాయణకు 1,20,551 ఓట్లు పోలయ్యాయి. 18 రౌండ్లలో ఓట్లు లెక్కించారు.

న్యాయవాది మృతికి సంతాపం



కోటయ్య (ఫైల్)

నెల్లూరు (లీగల్): లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది తన్నీరు కోటయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతికి బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమమహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్య యాదవ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి రోజారెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

నీట్‌లో ‘నారాయణ’ అత్యుత్తమ ప్రతిభ



నెల్లూరు(అర్బన్): నీట్ ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను హరనాథపురంలోని కళాశాలలో మంగళవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో 720కు 720 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకుతో పాటు 715, 705, 700 ర్యాంకులను ఓపెన్ కేటగిరీలో సాధించారని వివరించారు. నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థి సందీప్ చౌదరి ప్రథమ ర్యాంక్‌ను సాధించారని చెప్పారు. వెంకటసాత్విక్ (106), సౌరభ్‌రెడ్డి (135), ఫణిశ్రీ శశాంక్ (1310), చెంచు ఈశ్వర ప్రసాద్ (1987) ర్యాంకులను సాధించారన్నారు.

కసుమూరులో ట్రాఫిక్ సమస్యలు



రోడ్డుపై అడ్డంగా నిలిపిన ఆటోలు



కసుమూరు దర్గా

వెంకటాచలం : మండలంలోని కసుమూరు గ్రామంలో ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన మస్తాన్‌వలీ దర్గా కసుమూరులో ఉంది. దర్గాకు వెళ్లే ద్వారం వద్ద ఆటోలు రోడ్డుపైనే అడ్డంగా నిలుపుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆటో నిర్వాహకులు ఎక్కువ సేపు రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఆటో ఎక్కించుకునేందుకు వేచి ఉంటున్నారు. దీనివల్ల ట్రాఫిక్ నిలిచిపోయి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలువురు ప్రయాణికులు రోడ్డుపైనే ఆటోలు అడ్డంగా నిలిపితే ఎలా అని ప్రశ్నిస్తుండగా ఆటో డ్రైవర్లు గొడవలకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని కసుమూరు దర్గా వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



కొడవలూరు: యల్లాయపాళెం గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



కొడవలూరు : వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా మండలంలోని యల్లాయపాళెం గ్రంథాలయంలో లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో నీతి కథలు, మహా నేతల వీరగాథలు చదివించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ నెల్లూరు శరణ్య మాట్లాడుతూ క్విజ్ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంపొందుతుందన్నారు. చిన్ననాటి నుంచే దేశ భక్తి, నైతిక విలువలు పెంపొందించేలా విద్యార్థులకు శిక్షణా శిబిరంలో శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు.

- విద్యార్థులకు ప్రయోజనకరంగా వేసవి శిక్షణా శిబిరం దోహద పడుతోందని కొడవలూరు గ్రంథాలయాధికారి కె.రాజేశ్వరి స్పష్టం చేశారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో దేశ నాయకుల చరిత్రలను ల్యాప్‌టాప్‌లో విద్యార్థులకు ప్రదర్శించి చూపడంతో పాటు తెలుగు, ఆంగ్ల కఠిన పదాలను సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో అన్నిరంగాలపై నైపుణ్యం పెంపొందుతుందన్నారు. చిత్రాల రూపంలో చూస్తూ వినడం వల్ల ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని వివరించారు.

శిథిలావస్థలో గ్రంథాలయం



శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయం

మనుబోలు : మండల కేంద్రంలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్ సెంటర్‌లోని ఏసీ సుబ్బారెడ్డి పార్క్‌లో సుమారు 40 ఏళ్ల క్రితం గ్రంథాలయం కోసం సొంత భవనం నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ఏక్షణంలో అయినా కూలేలా ఉంది. శ్లాబు పెచ్చులూడి పడుతుండడంతో పాఠకులు లోపల కూర్చునేందుకు భయపడుతున్నారు. వరండాకు సపోర్టుగా ఉన్న ఏకైక పిల్లర్ దెబ్బతిని విరిగిపోయేలా ఉంది. గోడలపై చెట్లు మొలిచాయి. భవనంపై నీరు వెళ్లే రంధ్రాలు పూడిపోవడంతో వర్షం వచ్చిందంటే నీరు ఆగి మూడు నుంచి నాలుగు రోజుల వరకూ ఉరుస్తూనే ఉంటుంది. గ్రామ నడిబొడ్డున గ్రంథాలయం ఉండడంతో పాఠకులతో నిత్యం సందడిగా ఉంటుంది. ప్రస్తుతం గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



గోడలపై మొలిచిన చెట్టు




దెబ్బతిన్న వరండా పిల్లర్

నాసిరకం విత్తనాలకు చెక్



కోవూరులోని అగ్రికల్చర్ ల్యాబ్



ల్యాబ్‌లో ఉన్న పరికరాలు

- ప్రతి నియోజకవర్గంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు
- విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరీక్షలు
- జిల్లాలో ఆరు ల్యాబ్‌లు అందుబాటులోకి..

కోవూరు : గతంలో నాసిరకం విత్తనాలని తెలియక సాగు చేసి మొలకల కోసం నెలల పాటు ఎదురు చూసిన రైతులున్నారు. మొలకెత్తిన పంట చేతికి వచ్చే దశలో పూత రాలేదని, కాయ కాయలేదని పెట్టిన పెట్టుబడి నేలపాలైన విషయాన్ని గ్రహించి ఆవేదనతో గుండెలు ఆగిన రైతులు ఎంతో మంది ఉన్నారు. పురుగు మందులు కల్తీవని తెలియక తీరా పంట పూర్తిగా నాశనమయ్యే సరికి పుణ్యకాలం కాస్త గడిచిపోయేది. వ్యవసాయం చేయాలంటే లాభాల సంగతి దేవుడెరుగు కనీసం పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అనే నమ్మకాన్ని రైతులు కోల్పోయిన దశలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి భరోసా కల్పించారు. రైతులు సాగు చేసే పంటకు ప్రాథమిక వనరులైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నాణ్యమైన వాటిని అందించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరుతో ప్రతి నియోజకవర్గానికి వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

రైతులకు అందుబాటులోనే నాణ్యమైన పరీక్షలు

గతేడాది వరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను తెలుసుకోవాలంటే నమునాలు సేకరించిన వ్యవసాయాధికారులు వాటిని రాష్ట్రంలోని సుదీర్ఘ ప్రాంతాలకు పంపి అక్కడ ఉన్న ల్యాబ్‌లలో పరీక్షించే వారు. వాటి నివేదికలు వచ్చేసరికి వ్యవసాయ సీజన్ కాస్త ముగిసిపోయేదని రైతులు ఆందోళన చెందేవారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకుండా నియోజకవర్గానికి ఒకటి చొప్పున అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. రైతులకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే సమీపంలోనే ల్యాబ్ టెస్టింగ్‌లో పరీక్షలు చేయించుకున్న తరువాత నమ్మకంగా సాగు చేసుకునే అవకాశం కల్పించారు. వ్యవసాయాధికారులు కూడా కొన్ని నమునాలను పరిశీలించి డీకోడింగ్‌కు పంపించాల్సి ఉండేది. గతంలో సుదూర ప్రాంతాలకు పంపించడం వల్ల జాప్యం జరుగుతుండేది. ఇప్పుడు వ్యవసాయాధికారులు సేకరించిన నమునాలను జిల్లాలోనే టెస్టింగ్ ల్యాబ్‌లకు పంపించి వాటి నాణ్యత నివేదికలను సకాలంలో సేకరిస్తున్నారు.

నియోజకవర్గానికి ఒక టెస్టింగ్ ల్యాబ్

జిల్లాలోని కోవూరు, కావలి, ఆత్మకూరు, సర్వేపల్లి, కందుకూరులో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. వాటికి టెస్టింగ్ మెటీరియల్స్, కెమికల్స్ రావాల్సి ఉంది. అవి కూడా ఒకటి రెండు నెలల్లో ప్రారంభించేందుకు జిల్లా అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. రైతులు నాణ్యతను తెలుసుకునేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. డీలర్లు, ప్రైవేటు కంపెనీల వారు మాత్రం టెస్టింగ్ సమయంలో వాటి పరిమాణాన్ని బట్టి వెయ్యి రూపాయలు నుంచి రూ.3 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

ఎలాంటి పరీక్షలు చేస్తారంటే..

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో అన్నిరకాల పంటలను సాగు చేసే రైతులు లక్ష మందికి పైగా ఉన్నట్లు వ్యవసాయాధికారులు అంచనా. జిల్లాలో ఎక్కువగా సాగు చేసే వరి, జనుము, మినుము, పెసర, పిల్లిపెసర, అలసందలు, కంది వంటి విత్తనాలను ప్రభుత్వమే రాయితీపై రైతులకు అందిస్తుంది. మొలక శాతాన్ని పరీక్షించి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందిస్తోంది. వాటినే రైతులకు అదనంగా కావాల్సి ఉంటే ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేసుకోవచ్చు. పంటల పెరుగుదలకు వినియోగించే ఎరువుల్లో యూరియా, డీఏపీ, ఎస్ఎస్‌పీ పొటాష్ వంటి వాటిని కూడా అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లలో పరీక్ష చేసుకునే వెసులుబాటు ఉంది. పంటలకు వ్యాపించే తెగుళ్ల నివారణకు ఉపయోగించే పురుగు మందల నాణ్యతను కూడా పరీక్షించవచ్చు. రానున్న రోజుల్లో పురుగు మందుల నాణ్యతను కూడా పరీక్షించేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు అవకాశం కల్పిస్తారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు భూసార పరీక్షలను కూడా నిర్వహించే అవకాశం ఉంది.

లక్ష మంది రైతులకు మేలు

విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను పరీక్షించేందుకు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. వాటిలో రెండు కేంద్రాల్లో పరీక్షలు ప్రారంభమయ్యాయి. అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నాణ్యతను తెలుసుకోవడమే కాకుండా పంట నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుంది.

– సత్యవాణి, జేడీ, అగ్రికల్చర్, నెల్లూరు

క్లుప్తంగా

చందనాలంకారంలో ఆంజనేయుడు



ముత్తుకూరు : ముత్తుకూరు మండల కేంద్రంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వాయు పుత్రుడు చందన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చాడు. విద్యుద్దీపాల తోరణాలతో దేదీప్యమానంగా అలంకరించిన ఆలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పరాంకుశం శ్రీనివాసాచార్యులు-కృష్ణవేణి దంపతులు ఉభయకర్తగా వ్యవహరించారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు



పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ గావించారు.

భక్తిశ్రద్ధలతో వసంతోత్సవాలు



విశేష పుష్పాలంకారం



తిరుమంజనం

నెల్లూరు(బృందావనం): నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో వసంతోత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఉభయదేవేరులతో కొలువైన స్వామివారికి విశేష పూజలను అర్చకులు, వేదపండితులు జరిపారు. స్వామివారికి ప్రాకారోత్సవాన్ని రాత్రి నిర్వహించారు. ఉభయ కర్తలుగా దివి సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.



హంసవాహనంపై ఆంజనేయుడు

నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హంసవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. విశేష పుష్పాలంకారంలో కొలువైన ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా విరుపావరుల గిరికృష్ణ, సంయుక్త దంపతులు వ్యవహరించారు. ఈఓ దర్గయ్య, మహేష్ పర్యవేక్షించారు.

క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడారు. డాక్టర్ అంకిరెడ్డి సౌజన్యంతో వీటిని అందజేశామని తెలిపారు. అసోసియేషన్ నిర్వాహకులు నరేంద్రరెడ్డి, జయదేవ్, రాఘవేంద్రశెట్టి, రవిచంద్ర, గోపీనాథ్, గఫార్, సుబ్బరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి,



రామ్మోహన్‌రెడ్డి, బలరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలసుబ్రహ్మణ్యం జయంతి

నెల్లూరు(బృందావనం): సినీ నేపథ్య గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని చేతన సంగీత, సాహిత్య, సాంస్కృతిక వేదిక కార్యదర్శి యజ్ఞావఝుల శేషగిరీశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆదిత్యనగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరీశం మాట్లాడారు. బాలసుబ్రహ్మణ్యం తన మధురగానంతో సంగీత, సాహిత్యాభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సుబ్రహ్మణ్యం, విశ్వనాథం,



బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి నివాళులు

గట్టుపల్లి ఆదిశేషు, సుబ్బరాయుడు, దివ్యపావని, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై కోదండరాముడు

సంగం: హనుమాన్ జన్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సంగం మండలంలోని శ్రీరామచంద్రాపురంలో సీతా సమేత కోదండరామస్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు.

శంకరమఠంలో రుద్ర హోమం రేపు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని శంకరమఠంలో మహామృత్యుంజయ అమృత పాశుపత రుద్రహోమాన్ని గురువారం నిర్వహించనున్నామని మఠం నిర్వాహకులు కొర్రపాటి నందకిషోర్, ఉషాకుమారి దంపతులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు విశేషంగా తరలిరావాలని కోరారు.

నారాయణ విజయం

నెల్లూరు(పొగతోట): నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణ 72,489 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌కు 48,062 ఓట్లు.. నారాయణకు 1,20,551 ఓట్లు పోలయ్యాయి. 18 రౌండ్లలో ఓట్లు లెక్కించారు.

న్యాయవాది మృతికి సంతాపం



కోటయ్య (ఫైల్)

నెల్లూరు (లీగల్): లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది తన్నీరు కోటయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతికి బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమమహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్య యాదవ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి రోజారెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

నీట్‌లో 'నారాయణ' అత్యుత్తమ ప్రతిభ



నెల్లూరు(అర్బన్): నీట్ ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను హరనాథపురంలోని కళాశాలలో మంగళవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో 720కు 720 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకుతో పాటు 715, 705, 700 ర్యాంకులను ఓపెన్ కేటగిరీలో సాధించారని వివరించారు. నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థి సందీప్ చౌదరి ప్రథమ ర్యాంక్‌ను సాధించారని చెప్పారు. వెంకటసాత్విక్ (106), సౌరభ్‌రెడ్డి (135), ఫణిశ్రీ శశాంక్ (1310), చెంచు ఈశ్వర ప్రసాద్ (1987) ర్యాంకులను సాధించారన్నారు.

కసుమూరులో ట్రాఫిక్ సమస్యలు



రోడ్డుపై అడ్డంగా నిలిపిన ఆటోలు

వెంకటాచలం : మండలంలోని కసుమూరు గ్రామంలో ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన మస్తాన్‌వలీ దర్గా కసుమూరులో ఉంది. దర్గాకు వెళ్లే ద్వారం వద్ద ఆటోలు రోడ్డుపైనే అడ్డంగా నిలుపుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆటో నిర్వాహకులు ఎక్కువ సేపు రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఆటో ఎక్కించుకునేందుకు వేచి ఉంటున్నారు. దీనివల్ల ట్రాఫిక్ నిలిచిపోయి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలువురు ప్రయాణికులు రోడ్డుపైనే ఆటోలు అడ్డంగా నిలిపితే ఎలా అని ప్రశ్నిస్తుండగా ఆటో డ్రైవర్లు గొడవలకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని కసుమూరు దర్గా వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పరిష్కరించాలని కోరుతున్నారు.



కసుమూరు దర్గా

విద్యార్థులకు క్విజ్ పోటీలు



కొడవలూరు: యల్లాయపాలెం గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



కొడవలూరు : వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా మండలంలోని యల్లాయపాలెం గ్రంథాలయంలో లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో నీతి కథలు, మహా నేతల వీరగాథలు చదివించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ నెల్లూరు శరణ్య మాట్లాడుతూ క్విజ్ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంపొందుతుందన్నారు. చిన్ననాటి నుంచే దేశ భక్తి, నైతిక విలువలు పెంపొందించేలా విద్యార్థులకు శిక్షణా శిబిరంలో శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు.

- విద్యార్థులకు ప్రయోజనకరంగా వేసవి శిక్షణా శిబిరం దోహద పడుతోందని కొడవలూరు గ్రంథాలయాధికారి కె.రాజేశ్వరి స్పష్టం చేశారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో దేశ నాయకుల చరిత్రలను ల్యాప్‌టాప్‌లో విద్యార్థులకు ప్రదర్శించి చూపడంతో పాటు తెలుగు, ఆంగ్ల కఠిన పదాలను సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో అన్నిరంగాలపై నైపుణ్యం పెంపొందుతుందన్నారు. చిత్రాల రూపంలో చూస్తూ వినడం వల్ల ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని వివరించారు.

శిథిలావస్థలో గ్రంథాలయం



శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయం

మనుబోలు : మండల కేంద్రంలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్ సెంటర్‌లోని ఏసీ సుబ్బారెడ్డి పార్క్‌లో సుమారు 40 ఏళ్ల క్రితం గ్రంథాలయం కోసం సొంత భవనం నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ఏక్షణంలో అయినా కూలేలా ఉంది. శ్లాబు పెచ్చులూడి పడుతుండడంతో పాఠకులు లోపల కూర్చునేందుకు భయపడుతున్నారు. వరండాకు సపోర్టుగా ఉన్న ఏకైక పిల్లర్ దెబ్బతిని విరిగిపోయేలా ఉంది. గోడలపై చెట్లు మొలిచాయి. భవనంపై నీరు వెళ్లే రంధ్రాలు పూడిపోవడంతో వర్షం వచ్చిందంటే నీరు ఆగి మూడు నుంచి నాలుగు రోజుల వరకూ ఉరుస్తూనే ఉంటుంది. గ్రామ నడిబొడ్డున గ్రంథాలయం ఉండడంతో పాఠకులతో నిత్యం సందడిగా ఉంటుంది. ప్రస్తుతం గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



గోడలపై మొలిచిన చెట్లు




దెబ్బతిన్న వరండా పిల్లర్

నాసిరకం విత్తనాలకు చెక్



కోవూరులోని అగ్రికల్చర్ ల్యాబ్



ల్యాబ్‌లో ఉన్న పరికరాలు

- ప్రతి నియోజకవర్గంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు
- విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరీక్షలు
- జిల్లాలో ఆరు ల్యాబ్‌లు అందుబాటులోకి..

కోవూరు : గతంలో నాసిరకం విత్తనాలని తెలియక సాగు చేసి మొలకల కోసం నెలల పాటు ఎదురు చూసిన రైతులున్నారు. మొలకెత్తిన పంట చేతికి వచ్చే దశలో పూత రాలేదని, కాయ కాయలేదని పెట్టిన పెట్టుబడి నేలపాలైన విషయాన్ని గ్రహించి ఆవేదనతో గుండెలు ఆగిన రైతులు ఎంతో మంది ఉన్నారు. పురుగు మందులు కల్తీవని తెలియక తీరా పంట పూర్తిగా నాశనమయ్యే సరికి పుణ్యకాలం కాస్త గడిచిపోయేది. వ్యవసాయం చేయాలంటే లాభాల సంగతి దేవుడెరుగు కనీసం పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అనే నమ్మకాన్ని రైతులు కోల్పోయిన దశలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి భరోసా కల్పించారు. రైతులు సాగు చేసే పంటకు ప్రాథమిక వనరులైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నాణ్యమైన వాటిని అందించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరుతో ప్రతి నియోజకవర్గానికి వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

రైతులకు అందుబాటులోనే నాణ్యమైన పరీక్షలు

గతేడాది వరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను తెలుసుకోవాలంటే నమునాలు సేకరించిన వ్యవసాయాధికారులు వాటిని రాష్ట్రంలోని సుదీర్ఘ ప్రాంతాలకు పంపి అక్కడ ఉన్న ల్యాబ్‌లలో పరీక్షించే వారు. వాటి నివేదికలు వచ్చేసరికి వ్యవసాయ సీజన్ కాస్త ముగిసిపోయేదని రైతులు ఆందోళన చెందేవారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకుండా నియోజకవర్గానికి ఒకటి చొప్పున అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. రైతులకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే సమీపంలోనే ల్యాబ్ టెస్టింగ్‌లో పరీక్షలు చేయించుకున్న తరువాత నమ్మకంగా సాగు చేసుకునే అవకాశం కల్పించారు. వ్యవసాయాధికారులు కూడా కొన్ని నమునాలను పరిశీలించి డీకోడింగ్‌కు పంపించాల్సి ఉండేది. గతంలో సుదూర ప్రాంతాలకు పంపించడం వల్ల జాప్యం జరుగుతుండేది. ఇప్పుడు వ్యవసాయాధికారులు సేకరించిన నమునాలను జిల్లాలోనే టెస్టింగ్ ల్యాబ్‌లకు పంపించి వాటి నాణ్యత నివేదికలను సకాలంలో సేకరిస్తున్నారు.

నియోజకవర్గానికి ఒక టెస్టింగ్ ల్యాబ్

జిల్లాలోని కోవూరు, కావలి, ఆత్మకూరు, సర్వేపల్లి, కందుకూరులో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. వాటికి టెస్టింగ్ మెటీరియల్స్, కెమికల్స్ రావాల్సి ఉంది. అవి కూడా ఒకటి రెండు నెలల్లో ప్రారంభించేందుకు జిల్లా అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. రైతులు నాణ్యతను తెలుసుకునేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. డీలర్లు, ప్రైవేటు కంపెనీల వారు మాత్రం టెస్టింగ్ సమయంలో వాటి పరిమాణాన్ని బట్టి వెయ్యి రూపాయలు నుంచి రూ.3 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

ఎలాంటి పరీక్షలు చేస్తారంటే..

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో అన్నిరకాల పంటలను సాగు చేసే రైతులు లక్ష మందికి పైగా ఉన్నట్లు వ్యవసాయాధికారులు అంచనా. జిల్లాలో ఎక్కువగా సాగు చేసే వరి, జనుము, మినుము, పెసర, పిల్లిపెసర, అలసందలు, కంది వంటి విత్తనాలను ప్రభుత్వమే రాయితీపై రైతులకు అందిస్తుంది. మొలక శాతాన్ని పరీక్షించి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందిస్తోంది. వాటినే రైతులకు అదనంగా కావాల్సి ఉంటే ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేసుకోవచ్చు. పంటల పెరుగుదలకు వినియోగించే ఎరువుల్లో యూరియా, డీఏపీ, ఎస్ఎస్‌పీ పొటాష్ వంటి వాటిని కూడా అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లలో పరీక్ష చేసుకునే వెసులుబాటు ఉంది. పంటలకు వ్యాపించే తెగుళ్ల నివారణకు ఉపయోగించే పురుగు మందల నాణ్యతను కూడా పరీక్షించవచ్చు. రానున్న రోజుల్లో పురుగు మందుల నాణ్యతను కూడా పరీక్షించేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు అవకాశం కల్పిస్తారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు భూసార పరీక్షలను కూడా నిర్వహించే అవకాశం ఉంది.

లక్ష మంది రైతులకు మేలు

విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను పరీక్షించేందుకు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. వాటిలో రెండు కేంద్రాల్లో పరీక్షలు ప్రారంభమయ్యాయి. అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నాణ్యతను తెలుసుకోవడమే కాకుండా పంట నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుంది.

– సత్యవాణి, జేడీ, అగ్రికల్చర్, నెల్లూరు